

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం 23, నవంబర్ 2024 పేజీలు: 04

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం





- చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు
- రైతుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- రూ.500 బోనస్‌తో మరింత లబ్ధిదాయకం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి,
మచ్చ శ్రావణ్ రాయపర్తి :

మండలాన్ని, పేరుకేడులోని ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రమైన ఐకేపీ సెంటర్‌లో ప్రజా ప్రభుత్వం రైతులకు ఇచ్చినా మాట నెరవేరుస్తు, రైతు రూణమాఫి సన్న వరి ధాన్యానికి బోనస్ ఇస్తున్న సందర్బంగా, రైతులు, రైతు అనుబంధ సంఘాలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రేడ్డి మరియు కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీందర్ రేడ్డి మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతులకు రూ,,500 బోనస్ ఇస్తుందని, రైతు సంక్షేమనికి పెద్దపిర వేస్తూ ఏకాకాలంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా చారిత్రాత్మకంగా అన్నదాతలకు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణ మాఫీ చేసిందని తెలిపారు, గతంలో రైతులు మిగతా 2లో..

---

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి

2లో..



## బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి..

- నామినేటెడ్ పదవుల్లోనూ బీసీ కోటా ఉండాలి
- సింగిల్ విండో ఎన్నికల్లో బీసీలకు తీవ్ర అన్యాయం
- సబ్‌ప్లాన్ అమలు చేయాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

2లో..



# సీఎం రేవంత్, ఎమ్మెల్యే యశస్విని చిత్రపటాలకి పాలాభిషేకం

(మొదటిపేజీ తరువాయి..)

ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే రోజుల తరబడి నిలిచి,దళారులకు రైతులు అమ్ముకునే వారని కానీ ఇప్పుడు రాష్ట్రంలో ఆ పరిస్థితి ఎక్కడ లేదన్నారు, కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బులు జమ కావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు,రాబోయే రోజుల్లో ఒక్కొక్కటిగా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని, ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న, బిఆర్ఎస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు గట్టి బుద్ధి చెప్తారాని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్ ,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణా రెడ్డి,మండల ముఖ్య నాయకులు మాచర్ల ప్రభాకర్, మండల మహిళా అధ్యక్షురాలు ఊగా మునిత, డైరక్టర్ పూలూరు దామోదర్, గోవర్ధన్ రెడ్డి,ఎనగందుల మురళి,కిసాన్ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు,మచ్చ లక్ష్మి నారాయణ,గ్రామపార్టీ అధ్యక్షులు తీగాలా సాయిలు,బండి కుమార్, రహీమ్,మునవత్ రవి,గడం సుధాకర్, రఫి మరియు రైతు అనుబ%శీ%ధ సంఘాల నాయకులు, రైతులు,పార్టీ నాయకులు,ఐకేపీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి



**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణనను అత్యంత పగడ్బందీగా చేపట్టి ఆ లెక్కలను వెల్లడించి, స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ బిసి కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్, సభ్యుల ఆధ్వర్యంలో బీసీల స్థితిగతులపై నిర్వహించిన బహిరంగ విచారణ కార్యక్రమానికి హాజరై బీసీ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యా ఉద్యోగాలలో కూడా బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని, సహకార బ్యాంకు ఎన్నికలలో ఇప్పటివరకు రిజర్వేషన్లు లేవని రాబోయే ఎన్నికల్లో సింగిల్ విండో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 50 శాతం నిధులు కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలోనే బీసీ సబ్ ప్లాన్ ప్రవేశ పెట్టాలన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరం బీసీ, ఎంబీసీ సంచార జాతుల కార్పొరేషన్లకు పదివేల కోట్లు కేటా యించాలని, బీసీ విద్యార్థులకు పదివేల నిబంధన ఎత్తివే సి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల వలె ఉన్నత విద్యను అభ్యసిస్తున్న బీసీ విద్యార్థులకు మొత్తం ఫీజు రీఎంబ ర్సుమెంట్ అమలు చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పునఃపరిశీలించాలని, ఐదు శాతం జనాభాలేని వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన బీసీలు అత్యధికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని, ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బీసీలకు కూడా ప్రత్యేక యాక్ట్ తీసుకురావాలని లేదా ఎస్సీ, ఎస్టీ, యాక్ట్ నుండి బీసీలను మినహాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పదవులు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు, ప్రభుత్వ సలహాదారులు, జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరిండెంటులు, జీపీలు, పిపిలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం 50% వాటా కల్పించాలని కోరారు. టిజిపిఎస్సి అమలు చేస్తున్న జీవో 29ని రద్దు చేసి, పాతజీవో నెంబర్ 55ను అమలు చేయాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేసే ఉద్యోగాల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలపై విధించిన క్రిమీలేయరును రద్దు చేసి, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడంతో పాటు బిసి ఉద్యోగుల రిజర్వేషన్ల రక్షణకు ప్రతి ప్రభుత్వ శాఖలు లిజనింగ్ ఆఫీసర్లను నియమించి, ప్రభుత్వ పోస్టింగులలో ప్రమోషన్లలో బీసీ ఉద్యోగులకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటన్న గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు, అన్నసాగర్ నరసింహ,శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు శుక్రవారం తొర్రూరు పిఎసిఎస్ సెంటర్‌ను స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ తో కలిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్న వరి ధాన్యానికి గ్రేట్-ఏ క్వింటాకు రూ.2320 తోపాటు మద్దతు రూ. 500 రూపాయలను అందిస్తుందన్నారు. గ్రేడ్- బి వరి ధాన్యానికి రూ.2300 రూపాయలను అందిస్తుందన్నారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోతున్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులను సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్.నిరంజన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి,కంచర్ల వెంకటాచారి,సొంటి రెడ్డి సంధ్యారాణి,సామ రామూర్తి, మార్కెట్ సూపర్వైజర్ రమేష్, సెంటర్ ఇన్చార్జి ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధర్మారపు మహేందర్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి,మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్,కండక్టర్లకు ప్రోత్సాహక బహుమతులు అందజేత

**తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:**

ఆర్టీసీ డిపోలో అత్యంత ప్రతిభ కనబరిచిన డ్రైవర్,కండక్టర్ లకు డిపో మేనేజర్ పద్మావతి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.శుక్రవారం ఆద ర్శ ఉద్యోగుల అభినందన సభ సందర్భంగా డిపోలో బహుమతులు అందించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ డిపోలో విధులు నిర్వహిస్తూ ప్రతిభ కనపర్చి మంచి పేరు సాధించడం అభినందనీయమన్నారు. మిగతా ఉద్యోగులు కూడా దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టిఐ రజితరెడ్డి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రాన్ నెంబర్ కేటాయింపు ఆలస్యంపై ఎస్‌టిఓకు మెమోరాండం అందజేత

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 22:**

డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల ప్రాన్ నెంబర్ కేటాయింపు ఆలస్యంపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ( టిపిటిఎఫ్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి శుక్రవారం మరిపెడ ఎస్ టి ఓ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ 2024 కొత్త ఉపాధ్యాయుల నియామకం అక్టోబర్ 10న జరిగి రెండు నెలలు కావస్తున్న ఇం తవరకు ఉపాధ్యాయులకు ప్రాన్ నెంబర్ రాకపోవ డం వల్ల ఉపాధ్యాయుల వేతనాల్లో జాప్యం జరుగుతుందని ఉపాధ్యాయులు ఆందోళన గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతనాలతో ముడిపడి ఉన్న ప్రాన్ నెంబర్‌ని వెంటనే ఉపాధ్యాయులకు ఇవ్వాల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ వద్దూరి వేణుగోపాల్, నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి ఎన మాల శ్రీనివాస్, దంతాలపల్లి ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, కొంపెల్లి రామయ్య, బూర్గుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఆత్మహత్య దురదృష్టకరం

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల దవాఖాన పేరుతో ఇంటికి దారి లేకుండా గోడ నిర్మాణం చేసి సాయి రెడ్డి ఆత్మహత్యకు ప్రేరేపించిన రేవంత్ రెడ్డి కుటుంబం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గోటితో పోయే సమస్యలను గొడ్డలి దాకా తెస్తూ జీవిత చరమాంకంలో సాయి రెడ్డి ఇంటికి దారి లేకుండా గోడ కట్టి ఏం సాధించారని ప్రశ్నించారు. సాయి రెడ్డి ఆత్మహత్యకు కారకులైన వారందరి మీద చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పాలనలో మనుషుల ప్రాణాలకు వారి ఆకాంక్షలకు విలువ లేకుండా పోయిందని అన్నారు. సాయి రెడ్డి ఆత్మహత్య ఉదంతాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వనపర్తికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు

- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టికు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి నియోజకవర్గానికి ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ రెసిడెన్షియల్ హబ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా పర్తిగా పేరుగాంచిన వనపర్తి కీర్తి కిరీటంలో మరో మైలు రాయిని దాటిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మధిరలో అత్యుత్సాహం ప్రదర్శిస్తున్న పోలీసులకు
# హరీష్‌రావు సీరియస్ వార్నింగ్

-మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే - హరీష్ రావు

-చింతకాని మండలం ప్రొద్దుటూరు,లచ్చగూడెం గ్రామాల్లో విస్తృతంగా పర్యటన

-బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో గ్రాండ్ సక్సెస్

-పాల్గొన్న మాజీ మంత్రులు గంగుల,పువ్వాడ,ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ మధు,సండ్ర,కొండబాల

(నేటి ఫోకస్ న్యూస్) చింతకాని మాగి ముఖేష్:





మధిర నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు, లచ్చగూడెం గ్రామాల్లో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.మొదట ప్రొద్దుటూరు గ్రామంలో హరీష్ రావు కి పూలతో ఘన స్వాగతం పలికారు.ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆత్మహత్య చేసుకున్న బోజెడ్ల ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి,కుటుంబానికి బీఆర్ఎస్ ప్రభుత్వ పక్షాన అండగా ఉంటాం అని బీఆర్ఎస్ బృందం తెలిపింది.అనంతరం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ జడ్పీ ఛైర్మన్ కమల్ రాజు అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా పోలీసులకు హరీష్ రావు మాస్ వార్నింగ్ ఇచ్చారు.



## నూతన భవనం ప్రారంభోత్సవానికి పులిమామిడి రాజును ముఖ్య అతిథిగా ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం నాయకులు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ వామిని రఘుపతి) నవంబర్ :22

సంగారెడ్డి మండలం, ఇస్మాల్ ఖాన్ పేట గ్రామం నందు నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం కందిగాని పాండీ 1 యొక్క నూతన భవన ప్రవేశము, సత్యనారాయణ స్వామివ్రతము మరియు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ఆహ్వానించారు. తేది 25-11-2024 సోమవారం రోజున ఉదయం 10. 00 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించబడును కావున ముదిరాజ్ బంధువులందరూ సూచించిన సమయానికి తప్పక విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో అధ్యక్షులు వడిగపల్లి నాగరాజు, వడియపల్లి జనార్ధన్, వడియపల్లి ప్రభు, నీరుడి వెంకటేష్, యాదయ్య, సత్యనారాయణ, వడ్ల పుష్పమ్మ, శ్రీనివాస్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్మీ ప్రాంతాలలో సాధారణ ప్రజలకు రాకపోకలకు అనుమతి ఇవ్వాలి

### వివిధ సమస్యలపై బ్రిగేడియర్ ను కలిసిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతలు


### సానుకూలంగా స్పందించిన బ్రిగేడియర్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 22:



సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని ఆర్మీ ప్రాంతాలలో సాధారణ ప్రజ లకు రాక పోకలకు గేట్ లని తెరవాలని, ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్ లు బ్రిగేడియర్ నంజుదేశ్వర ను కోరారు. శుక్రవారం. బోర్డు ప్రెసిడెంట్ బ్రిగేడియర్ నంజుదేశ్వరను తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా కార్యాలయంలో, శ్రీ గణేష్ తో పాటు జంపన ప్రతాప్, కాంగ్రెస్ నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... లాల్ బజార్ లోని హనుమాన్ దేవాలయం గేట్, బోయిన్ పల్లిలోని పెన్షన్ లైన్, ఫైజాన్ స్కూల్ గేట్, 108 బజార్ లోని గేట్ లను తెరిచి సాధారణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... ఫైజాన్ స్కూల్ రోడ్డు అభివృద్ధికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ నిధులు కేటాయిస్తానని ఇటీవల హామిచ్చారని, ఫైజాన్ స్కూల్ రోడ్డును బ్రిగేడియర్ ను జంపన ప్రతాప్ కోరారు. సానుకూలంగా స్పందించిన బ్రిగేడియర్ త్వరలో జివోసి ఇన్ చీఫ్ తో కలిసి పర్యటించి సమస్యలు పరిశీలిస్తామని హామీచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళి ముదిరాజు, నాగినేని సరిత, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు



ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) నవంబర్ :22

జహీరాబాద్ అసెంబ్లీ పర్యటన లో భాగంగా శ్రీ నాగదేవత ఆలయంలో ఎంపీ రఘునందన్ రావు అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ గోల్ల భాస్కర్ ఆహ్వానం మేరకు జహీరాబాద్ అసెంబ్లీ పరిధిలోని పస్తేపూర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన పూజ కార్యక్రమంలో మెదక్ ఎంపీ శ్రీ రఘునందన్ రావు గారు జహీరాబాద్ మాజీ ఎంపీ శ్రీ %దీ,దీ% పాటిల్ కలిసి పాల్గొనడం జరిగింది. అనంతరం గొల్ల భాస్కర్ నివాసంలో పత్రిక సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా %వీూ% రఘునందన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేవలం తన ఉనికి కాపాడుకోవడం కోసమే పకులాడు తుందని విలేకరుల సమావేశంలో అన్నారు. రాహుల్ గాంధీ హిడెన్ బర్గ్ అనే ఒక పత్రికను అడ్డు పెట్టుకొని ప్రధాని నరేంద్ర మోదీ పై అవాస్తవాలని ప్రచారం చేస్తున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో మాజీ %వీూ దీదీ% పాటిల్ మాజీ %ణజజదీ% ఛైర్మన్ జైపాల్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం ఝరసంగం లో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అయాల అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం తెలపడం జరిగింది. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ , సుధీర్ బండారి , జిల్లా సహ్ కోశాధి కారి శ్రీనివాస్ గుప్తా , మండల అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి , ఓం కార్ , విశ్వనాథ్ , వైద్యనాథ్ ,%దీజీవీ% నాయకులు సోమ అనిల్ ,బండి వెంకట్ , పూల సంతోష్ , అలాగే జహీరాబాద్ పర్యట నలో పాల్గొనీ విజయవంతం చేసిన బీజేపీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేయాలి

### పార్లమెంటరీ డిఫెన్స్ స్టాండింగ్ కమిటీలోని మొత్తం 31 మంది సభ్యులకు లేఖలు పంపించాము

### సంకి రవీందర్ కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 22:



సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో విలీనం చేసే దీర్ఘకాలిక సమస్యపై జోక్యం చేసుకోవాలని, డిఫెన్స్ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీ రాధా మోహన్ సింగ్ జీ ని, కంటోన్మెంట్ వికాస్ మంచ్ ప్రధాన కార్యదర్శి సంకి రవీందర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సరైన బడ్జెట్, సిబ్బంది, మౌలిక సదుపాయాలు మరియు ప్రాథమిక సౌకర్యాల కొరత కారణంగా 4.5 లక్షల మంది నిర్వాసితులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వికాస్ మంచ్ హైలైట్ చేసింది. రక్షణ కార్యదర్శి మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పురోగతి సాధించినప్పటికీ, విలీన ప్రక్రియ ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోంది. కంటోన్మెంట్ జిహెచ్ఎంసిలో విలీనం వల్ల నిర్వాసితులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు మరియు సేవలు లభిస్తాయని వికాస్ మంచ్ అభిప్రాయపడిందాని సంకి రవీందర్ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నిర్వాసితులకు సజావుగా మరియు మంచి భవిష్యత్తు ఉండేలా చూడాలని శ్రీ రాధా మోహన్ సింగ్ జీ ని అభ్యర్థించారు. ఒక ముఖ్యమైన పరిణామంలో, కంటోన్మెంట్ వికాస్ మంచ్ 21 నవంబర్ 2024న పార్లమెంటరీ డిఫెన్స్ స్టాండింగ్ కమిటీలోని మొత్తం 31 మంది సభ్యులకు లేఖలు పంపింది. అత్యవసర ప్రాతిపదికన విలీన ప్రక్రియను వేగవంతం చేయడానికి వారిని అభ్యర్థించడం జరిగిందాని సంకి రవీందర్ కోరారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని చదవాలి




### -అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటికి అనుగుణంగా చదవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ సూచించారు. జిల్లాలోని అన్ని కేజిబివి లు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ప్రతి శుక్రవారం స్ఫూర్తి పేరుతో కెరీర్ గైడెన్స్, పరీక్షల సన్నద్ధత పై తరగతులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వనపర్తి కస్తూర్బా బాలికల విద్యాలయంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినులకు ప్రేరణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే ఒక నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకోవాలని వాటికి అనుగుణంగా చదవాలని సూచించారు. డాక్టర్ కావాలన్న, బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సంపాదించాలన్న ఎలాంటి కోర్సులు తీసుకోవాలి, వాటికి ఏ విధంగా సిద్ధం కావాలి అనేది విద్యార్థులకు వివరంగా వివరించారు. వైద్య రంగంలో ఎన్ని రకాల కోర్సులు ఉన్నాయి వాటినీ సాధించడానికి పోటీ పరీక్షలు ఏవిధంగా ఉంటాయో తెలియజేశారు. పదవ పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి భయం లేకుండా రాయాలని, ఇప్పటి నుంచే ఒక పద్ధతి ప్రకారం చదివితే సులువుగా మంచి మార్కులు సంపాదిస్తారని సూచించారు. జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాసులు, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామచంద్ర రావు సైతం వైద్య విద్య పై తమ విద్యా అనుభవాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జి.సి.డి ఓ శుభలక్ష్మి, స్కూల్ అసిస్టెంట్ కిరణ్, పల్ల శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం వెల్టురులోని జ్యోతిభా పులే రెసిడెన్షియల్ పాఠశాల, కొత్తకోట మండలం అమడబాకుల జూనియర్ కళాశాల వసతి గృహాన్ని కలక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేది పరిశీలించడంతో పాటు స్టాక్ రిజిస్టరును పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టరులో వారి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు.

# చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే భరోసా

### ట్రాఫిక్ డిజిపి తో మాట్లాడి వ్యాపారస్తులకు బ్రతుకు భరోసా ఇచ్చిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

### రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ నవంబర్ 22:**



బోయిన్ పల్లి అంబేద్కర్ మార్కెట్ యార్డ్ సమీపంలోని ఇటీవల ట్రాఫిక్ పోలీసులు కొన్ని వ్యాపార దుకాణాలను తొలగించడం తెలిసిన విషయమే. ఈ విషయంపై రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ స్థానిక వ్యాపారులతో కలిసి కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ ను కలిసి అక్కడి పరిస్థితిపై వివరించారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని, ట్రాఫిక్ డిసిపితో మాట్లాడి గతంలో చిరు వ్యాపారులు ఏ విధంగా వ్యాపారం చేసుకునేవారో, రోడ్డుపైకి రాకుండా వ్యాపారం చేసుకునే విధంగా డీజీపీతో మాట్లాడి, వ్యాపారస్తులకు బ్రతుకు భరోసా కల్పించారు. చిరు వ్యాపారస్తులకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు, రిటైల్ మార్కెట్ చైర్మన్ మక్కల సత్యనారాయణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కుల గణనకు ప్రతి ఒక్కరు సహకరించాలి



### ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ వారి సేవలు అభినందనీయం. శ్రీ గణేష్ కంటోన్మెంట్ శాసనసభ్యులు.

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 22:**

కుల కులగనన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ అన్నారు. శనివారం కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రిసోర్స్ పర్సన్స్ మరియు ఆశావర్కర్స్ తో ఎమ్మెల్యే శ్రీగణేష్ సమావేశం అయ్యారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ప్రస్తుతం జరుపుతున్న కులగణన సర్వే విధానం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సభలో ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే గారితో పంచుకున్నారు. తమకున్న కొన్ని సమస్యలను కూడా ఎమ్మెల్యే శ్రీగణేష్దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తమ కష్టానికి తగిన గుర్తింపు రావడం లేదని వారు వాపోయారు. వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ... వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు. అలాగే సమాజంలో ఆశావర్కర్లకు, రిసోర్స్ పర్సన్స్ కు తగిన గౌరవం దక్కేలా చూస్తానని తెలిపారు. అలాగే కులగణన సర్వేలో ఆశావర్కర్లు, రిసోర్స్ పర్సన్స్ అందిస్తున్న సహకారానికి, ఇతర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు వారు చేస్తున్న కృషిని, ప్రజలకు వారు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని అన్నారు.

**లబ్ధిదారులకు సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ.**

కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు, ఎమ్మెల్యే శ్రీ గణేష్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుండి సహాయం చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బల్వంత్ రెడ్డి, మురళి ముదిరాజ్, నాగినేని సరిత, సంతోష్ యాదవ్, నాగేష్ యాదవ్, వెంకటేష్, పాల్గొన్నారు.

# శ్రీనివాసమూర్తి పంతులకు గౌరవ డాక్టరేట్ పట్టా

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదాశివపేట్ (టోన్)నవంబర్ :22**



సదాశివపేట పట్టణమునకు చెందిన ప్రముఖ పురోహితులు శ్రీ లలితాంబిక జ్యోతిషాలయం, జ్యోతిష్య వాస్తు నిలయం స్థాపకులు దైవజ్ఞ, వాస్తు ప్రవీణ, కె శ్రీనివాసమూర్తి పంతులు గారికి ఢిల్లీలోని వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిషన్ వారు గౌరవ డాక్టరేట్ ను అందజేశారు, నవంబర్ 20వ తేదీ బుధవారం ఢిల్లీలోని ప్రధానమంత్రి సంగ్రహాలయములోని నెహ్రూ ఆడిటోరియం లో గౌరవ డాక్టరేట్ అందజేశారు, గత 20 సంవత్సరాలుగా జ్యోతిష్య వాస్తు శాస్త్రాలపై చేస్తున్న పరిశోధనకు గాను మరియు విశేష సేవా కార్యక్రమములు చే స్తున్నందుకు గాను ఈ గౌరవ డాక్టరేటును అందజేశారు, ఈ గౌరవ డాక్టరేటును ప్రముఖ బాలీవుడ్ నటుడు విందు ధారాసింగ్, మాజీ టిబిటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య ఏషీ పుష్ణాక్, సుప్రీంకోర్టు బార్ కౌన్సిల్ మాజీ సెక్రటరీ జనరల్ రోహిత్ పాండే, బుద్ధిష్ట్ మెంబర్ ఆఫ్ మైనార్టీ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రించ్చిన్ మా ల, ఎన్ఎండిసి సభ్యురాలు విశాఖ సైలని వీరి చేతులు మీదుగా గౌరవ డాక్టరేటును శ్రీనివాసమూర్తి అందుకోవడం జరిగింది, ఈ సందర్భంగా సదాశివపేటకు చెందిన ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు,పట్టణ ప్రముఖులు శ్రీనివాసు మూర్తి పంతులు గారికి అభినందనలు తెలిపినారు, గతంలో వివిధ సాంస్కృతిక సంస్థల ద్వారా జ్యోతిష్య వాస్తు శాస్త్ర రంగములలో వివిధ అవార్డులు అందుకోవటం జరిగినది, గత 20 సంవత్సరములుగా దైవజ్ఞ శ్రీ నివాస మూర్తి గారు జ్యోతిష్య వాస్తు శాస్త్రాల ద్వారా పురోహితునిగా మరియు ఆధ్యాత్మికవేత్తగా ప్రవచనాలు ఇస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

# ఘనంగా జయశాలి పి.డి సుందర్ రావు జన్మదిన వేడుకలు

**(నేటి ఫోకస్ న్యూస్) మధిర మాగి ముఖేష్:**



మధిర పట్టణంలో గల ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో బి.వో.యు.ఐ డైరెక్టర్ జయశాలి పి. డి సుందర్ రావు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ లో మహ అన్నదానం ఎర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితులు పెనుగంచిప్రోలు ప్రిన్సిపాల్ దావీదు,మధిర కోఆర్డినేటర్ ప్రసాద్,ఏఐటీసీసీ మధిర మండల ప్రెసిడెంట్ ధారెల్లి సురేష్ మరియు స్థానిక సంఘ సభ్యులు రాంబాబు, శ్యామ్, రహేల్, నయోమి, నీలిమ, పులోమాని, మమత, సలోమి తదితరులు పాల్గొన్నారు